క్లుప్తంగా

పథకాలపై పాట ఆవిష్కరణ



రచయిత నవీన్ ఏబీని సత్కరిస్తున్న గోపి

పాలకొల్లు అర్బన్: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పాటలు, స్కిట్‌లు, వీధి నాటికల రూపంలో ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి కవులు, రచయితల ఆవశ్యకత ఎంతో ఉందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు పట్టణానికి చెందిన నవీన్ ఏబీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రాసిన ఆడియో పాటను గోపి పార్టీ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఈ పాటను యూ ట్యూబ్‌లో లింక్ చేశారు. పాట రచయిత నవీన్‌ను గోపి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ దెందులూరు నియోజకవర్గ పరిశీలకుడు యడ్ల తాతాజీ, రాష్ట్ర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆర్థిక కార్పొరేషన్ డైరెక్టర్ వనుము సత్య కల్యాణి, మహిళా విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి కర్రా జయ సరిత తదితరులు పాల్గొన్నారు.

పెనుగొండ సీఐగా వెంకటేశ్వరరావు

పెనుగొండ: పెనుగొండ సీఐగా దేశింశెట్టి వెంకటేశ్వరరావు బాధ్యతలు చేపట్టారు. గురువారం సాయంత్రం ఆయన ఇప్పటి వరకూ సీఐగా వ్యవహరించిన జీవీవీ నాగేశ్వరరావు నుంచి బాధ్యతలు స్వీకరించారు. వెంకటేశ్వరరావు కోనసీమ జిల్లా డీసీఆర్‌బీ నుంచి బదిలీపై వచ్చారు.

హుండీల ఆదాయం లెక్కింపు



ఆదాయాన్ని లెక్కిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: నరసాపురం పట్టణం, మండలంలోని పలు ఆలయాల్లో గల హుండీల ఆదాయాన్ని గురువారం లెక్కించారు. భీమవరం దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వర్దినీడి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో జరిగిన ఈ లెక్కింపులో లక్ష్మణేశ్వరంలోని దుర్గాలక్ష్మణేశ్వర స్వామివారి రూ.1,83,000లు, పట్టణంలోని ఆదికేశవ ఎంబర్ మానార్ స్వామి రూ.1,65,496లు, మదనగోపాల స్వామి రూ.20,508లు, వెంకటేశ్వర స్వామివారికి రూ.30,008లు ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు. ఆలయ ఈవో చాగంటి సురేష్‌నాయుడు, సిబ్బంది తంగెళ్ల వెంకటేశ్వర్లు, బి.చంద్రశేఖర్, ఎం.రమేష్, బి.శ్రీనివాసరెడ్డి, బి.సూర్యారావు, ఆయా ఆలయాల ధర్మకర్తలు, పాలకవర్గ అధ్యక్షులు, సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం



మొగల్తూరులో కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ మేరీ, పక్కన చీఫ్ విప్ ప్రసాదరాజు

మొగల్తూరు: ఏసు క్రీస్తు మార్గం అనుసరణీయమని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మొగల్తూరు ఉప సర్పంచ్ బోణం నర్సింహరావు మామిడితోటలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడకలు, పంచాయతీ, సచివాలయ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జెడ్పీటీసీ తిరుమాని బాపూజీ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి అభిమానులకు పంచారు. కార్యక్రమంలో నాయకులు మోటుపల్లి రాంభాస్కరరావు, రేవు రాంబాబు, కుక్కల కృష్ణమోహన్, తన్నీడి గిరి, కొత్తపల్లి బాబి, దూసనపూడి దొరబాబు, మోకా శ్రీను, సాదనాల నాగరాజు, పడవల సత్యనారాయణ, అనంత సుబ్రమణ్యం, కట్టా మూర్తి, పెంకే చంటి, అయితం గంగాదర్, మోకా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చినగోపురంలో ధనుర్మాస పూజలు ప్రారంభం

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలోని శ్రీ చతుర్భుజ లక్ష్మీతాయార్లు సమేత శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణస్వామి (చినగోపురం) ఆలయంలో ధనుర్మాసం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి, ఆండాళ్ అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. ధనుర్మాసం 30 రోజులు ఉదయం వీణాగానం, పాశుర విన్నపం, మాల మార్పు, పూలజడ కైంకర్యం, పాల తీర్థం, పాశురార్థ వివరణ, అలంకరణ, టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్ట్ ఆధ్వర్యాన తిరుప్పావై ప్రవచనం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పీటీ గోవిందరావు తెలిపారు. 5వ రోజు పాశుర విన్నపం కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. పూజా కార్యక్రమాలు అనంతరం స్వామివారి ప్రసాద వితరణ చేశారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ జవ్వాజి పానకాలురావు పాల్గొన్నారు.

ఆదర్శ ముఖ్యమంత్రి వైఎస్ జగన్

- చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు
- వాడవాడలా జననేత పుట్టినరోజు వేడుకలు
- పలు సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ



నరసాపురం: కాటన్ పార్కులో పట్టణ సచివాలయాల ఉద్యోగుల నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



మొగల్తూరు: గాంధీ బొమ్మల సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న సర్పంచ్, జెడ్పీటీసీ తదితరులు



పాలకొల్లు అర్బన్: పూలపల్లి వైఎస్సార్ జంక్షన్‌లో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న మేకా శేషుబాబు, గుడాల గోపి

నరసాపురం: రికార్డు స్థాయిలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. గురువారం ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకను స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా భారీ కేక్‌ను పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ముదునూరి కట్ చేశారు. సీఎం జగన్ నాయకత్వంలో రాబోయే రోజుల్లో రాష్ట్ర మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. అనంతరం కాటన్ పార్కులో పట్టణ సచివాలయాల సిబ్బంది ఆధ్వర్యాన నిర్వహించిన జననేత జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని కేట్ కట్ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు వైకేఎస్, నరసాపురం సొసైటీ అధ్యక్షుడు షేక్ బులిమస్తాన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బర్రి శంకరం, సీహెచ్ చిన రెడ్డప్ప ధవేజీ, కావలి నాని, కౌన్సిలర్లు బర్రి జయరాజు, సిర్రా కాంతమ్మ, వంగా శ్రీకాంత్, జిల్లెళ్ల దిలీప్, కేసరి గంగరాజు, సోమరాజు భరత్, కోటిపల్లి దొరయ్య, గోరు సత్తిబాబు, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు బూసరపు జయ, దొంగ మురళీకృష్ణ, యూత్ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు చదలవాడ మెర్లిన్, మండల యూత్ అధ్యక్షుడు చినిమిల్లి చందు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి పాలన

మొగల్తూరు: రాష్ట్రంలో అభివృద్ధి పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మర్ని పుట్టినరోజులు జరుపుకోవాలని సర్పంచ్ మేరీ, జెడ్పీటీసీ తిరుమాని బాబ్జి ఆకాంక్షించారు. మొగల్తూరు గాంధీ బొమ్మల సెంటర్‌లో కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోణం నర్సింహరావు, నాయకులు పడవల సత్యనారాయణ, సంకు రాము, కుక్కల కృష్ణమోహన్, దూసనపూడి దొరబాబు, వేగి బాబి, తన్నీడి గిరి, పెంకే చంటి, కోనాల ప్రసాద్, రాజు, కుమార్ జాన్, కుక్కల సోమేశ్వరరావు, జక్కంశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విజన్ ఉన్న నాయకుడు సీఎం జగన్

పాలకొల్లు అర్బన్: పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించిన రోజునే సమసమాజ స్థాపన జరుగుతుందని, అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా పాలన సాగిస్తున్న ఒక విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లులో సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు గోపి ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. పూలపల్లి వైఎస్ఆర్ జంక్షన్‌లో టీటీడీ పాలక మండలి సభ్యుడు మేకా శేషుబాబు ఆధ్వర్యాన గోపి చేతుల మీదుగా పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు, పాలు అందజేశారు. అలాగే యాళ్లవానిగరువులోని పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ, డీఎన్నార్ మహిళా కళాశాల విద్యార్థులు, గోపి, ఆయన కుమారుడు సాయిబాలాజీ, నాయకులు, కార్యకర్తలు సుమారు 100 మంది రక్తదానం చేశారు. ప్రభుత్వాసుపత్రి వద్ద ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన బస్ షెల్టర్‌ను గోపి ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనంద ప్రకాష్, పార్టీ చింతలపూడి, దెందులూరు నియోజకవర్గాల పరిశీలకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి, జెడ్పీటీసీలు నడపన గోవిందరాజుల నాయుడు, గుంటూరు పెద్దిరాజు, వైస్ ఎంపీపీలు యన్నాబత్తుల నాగేశ్వరరావు, పడవల సునీల్ బాబు, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, అడబాల గార్డెన్స్ అధినేత అడబాల వెంకటరమణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, రాష్ట్ర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వనుము సత్యకల్యాణి, పార్టీ కన్వీనర్లు చందక సత్తిబాబు, మానుకొండ శ్రీనుబాబు, విప్పర్తి ప్రభాకరరావు, ఎం.మైఖేల్‌రాజు, ఖండవల్లి వాసు, మద్దా చంద్రకళ, కర్రా జయసరిత, పలు ఆలయాల చైర్మన్లు, పార్టీ విభాగాల నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పేదల పెన్నిధి జగనన్న

నరసాపురం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదల పక్షపాతిగా పనిచేస్తున్నారని, ప్రజలు జగనన్నను దేవుడిగా కొలుస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలం సీతారామపురం సౌత్ గ్రామ సచివాలయ ప్రాంగణంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. వేడుకలకు శాసన మండలి సభ్యుడు కవురు శ్రీనివాస్, చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు ఆనందంగా జీవనం సాగిస్తున్నారన్నారు. గ్రామస్తులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, అగ్నికుల క్షత్రియ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ, సర్పంచ్‌లు దొండపాటి వెంకటేశ్వరరావు, పులపర్తి భ్రమరాంబాదేవి, అద్దంకి బ్రహ్మాజీ, కస్తూరి రంగ, జేవీఆర్, వాస్కూరి నర్సింహస్వామి, అడబాల అయ్యప్ప నాయుడు, దొంగా మురళీకృష్ణ, చినమిల్లి చందు, పులపర్తి ప్రతాప్, వంగలపూడి యేషయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగనన్నకే అవ్వతాతల ఆశీస్సులు

పోడూరు: సీఎం జగనన్నకే రాష్ట్రంలోని అవ్వతాతల ఆశీస్సులు మెండుగా ఉన్నాయని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల గోపి అన్నారు. వేడంగిపాలెంలోని విశ్వ మానవ వేదిక వృద్ధాశ్రమంలో అధ్యక్షుడు మల్లుల సురేష్ ఆధ్వర్యాన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకను నిర్వహించారు. దుబాయ్‌లో ఉంటున్న పాలకొల్లు మండలం చందపర్రు గ్రామానికి చెందిన సీఎం జగన్ అభిమాని బొండా కుమార్ ఏర్పాటు చేసిన కేక్‌ను ఇన్‌చార్జ్ గోపి కట్ చేసి వృద్ధులకు తినిపించారు. అల్పాహారాన్ని పంపిణీ చేశారు. విశ్వ మానవ వేదిక ఆధ్వర్యంలో వృద్ధులకు గోపి చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ బొండపల్లి గిరిజ, డాక్టర్ మల్లుల జ్ఞానేశ్వరి, అన్నదాన సమాజ సభ్యురాలు శిడగం రమణమ్మ, కుక్కల బసవరావు తదితరులు పాల్గొన్నారు. కవిటంలో గ్రామ వలంటీర్ల ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుక నిర్వహించారు. భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, సొసైటీ ఛైర్మన్ కర్రి శ్రీనివాసరెడ్డి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబళ్ల భాస్కరరావు, ఏఎంసీ మాజీ వైస్ ఛైర్మన్ పడాల సత్యనారాయణ రెడ్డి, మండల కన్వీనర్ పిల్లి నాగన్న, ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు సత్తి మురళీకృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ పోతంశెట్టి సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పోడూరులో సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు అధ్యక్షతన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకను నిర్వహించారు. కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు, సొసైటీ చైర్మన్ రుద్రరాజు శివాజీరాజు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ చేకూరి సూరిబాబు, కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, దేవస్థానం చైర్మన్ పోడూరి సత్యసాయిబాబా, ఏఎంసీ డైరెక్టర్ గంటా గిరిబాబు, ఎంపీటీసీ పోడూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి సీఎం జగన్

పెనుగొండ: పేదల ప్రజలకు అండగా నిలిచి సంక్షేమాన్ని అమలు చేసిన జననేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రుడా చైర్మన్, వైఎస్సార్ సీపీ ఆచంట నియోజకవర్గ పరిశీలకురాలు మేడపాటి షర్మిలా రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకుని తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు కార్యాలయంలో కేక్ కట్ చేశారు. 83 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. రామేశ్వరానికి చెందిన అయ్యప్ప రెడ్డి 16వ సారి రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, ఎంపీపీలు కేఎస్‌వీ నారాయణ రెడ్డి(వాసు), పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), సబ్బితి సుమంగళి, జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, ఏఎంసీ వైస్ చైర్మన్ గుబ్బల వీర బ్రహ్మం, కార్పొరేషన్ల డైరెక్టర్లు కొవ్వూరి వేణుమాధవ రెడ్డి, పోతుమూడి రామచంద్రరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, మండల కన్వీనర్లు నాగన్న, జక్కంశెట్టి చంటి, గూడూరి దేవేంద్రుడు, మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ కర్రి అనురాధ, సర్పంచ్‌లు కోట సరోజినీ వెంకటేశ్వరరావు, బోడపాటి బుల్లియ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఆచంటలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వైట్ల కిషోర్ ఆధ్వర్యంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్‌చేసి పేదలకు, వృద్ధులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు ఉల్లం జ్యోతి రామానుజం, తప్పెట్ల విజయకుమారి, దేవిరెడ్డి రాంబాబు, ఇందుకూరి ఉమాదేవి, మనవర్తి విజయ్, మండేలా శ్రీనివాస్, వస్కా ఉమేష్, ముడకల నాని, అరిగెల సురేష్‌లు పాల్గొన్నారు. కొడమంచిలిలో ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ ఆధ్వర్యంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. పేదలకు, వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ జాయింగ్ సెక్రటరీ పాస్టర్ బి.డేవిడ్ రాజు, రైతు సంఘ అధ్యక్షుడు మన్నే సుబ్బారావు, కొండేటి రమేష్ పాల్గొన్నారు. ఇలపర్రులో సీఎం జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలే సీఎం వైఎస్ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తాయన్నారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి, మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, సొసైటీ డైరెక్టరు దిడ్ల వెంకట్రావు, సచివాలయ కన్వీనరు పీత మందులు, పడపట్ల మధు, కటికతల జయానందం, సాదే గోపాలం, పీతల ప్రభాకర్, ఉన్నమట్ల వెంకటేశ్వర్లు, గున్నం అశోక్ పాల్గొన్నారు.

పెనుమంట్ర మండలంలో..

పెనుమంట్ర: మండలంలోని పలు గ్రామాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఎస్.ఇల్లిందలపర్రులో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు కేక్ కట్ చేశారు. మార్టేరు జగనన్న కాలనీలో లబ్ధిదారులు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రి గౌరీ సుభాషిణి, సర్పంచ్ మట్టా కుమారి రాము ముఖ్య అతిధులుగా హాజరై లబ్ధిదారులతో కేక్ కట్ చేయించారు. మాముడూరులో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గూడూరి దేవేంద్రుడు ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలు నిర్వహించారు. పెనుమంట్రలో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తేతలి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెనుగొండ ఏఎంసీ చైర్‌పర్సన్ వెలగల వెంకటరమణ, కేకు కట్‌చేసి పేదలకు రొట్టెలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి సభ్యుడు కొవ్వూరి చిన్నారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గండి రామారావు, మాజీ సర్పంచ్ గండి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కొవ్వూరి నాగమోహన్‌రెడ్డి, నల్లమిల్లి రామిరెడ్డి, గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పెనుమంట్ర: ఎస్.ఇల్లిందలపర్రు ఎంపీయూపీ స్కూల్‌లో కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు



నరసాపురం రూరల్: సీతారామపురం సౌత్‌లో కేక్ కట్ చేస్తున్న చీఫ్ విప్ ముదునూరి, ఎమ్మెల్సీ కవురు తదితరులు



పోడూరు: వేడంగిపాలెం వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకుడు గుడాల గోపి



పెనుగొండ: తూర్పుపాలెంలో కేక్ కట్ చేస్తున్న రుడా చైర్మన్ షర్మిలా రెడ్డి



పెనుగొండ: కొడమంచిలిలో కేక్ కట్ చేసి దుప్పట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ట్యాబ్‌లతో విద్యార్థుల్లో మేధాశక్తి పెంపు



మొగల్తూరు: మొగల్తూరు హైస్కూల్‌లో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న చీఫ్ విప్ ప్రసాదరాజు



నరసాపురం రూరల్: తూర్పుతాళ్లు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ



పెనుగొండ: పెనుగొండలో ఉపాధ్యాయులకు ట్యాబ్‌లను అందిస్తున్న ఎంపీపీ పూతినీడి పెద్ద

- చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

మొగల్తూరు: విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచేందుకే ప్రభుత్వం ట్యాబ్‌లు పంపిణీ చేస్తోందని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు కోరారు. గురువారం మొగల్తూరు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొగల్తూరులోని 116 మందికి, ముత్యాలపల్లి ఉన్నత పాఠశాలలోని 172 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ప్రసాదరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ.1.78 కోట్లతో 1,986 ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజున విద్యార్థులకు ఉపయోగపడేలా ట్యాబ్‌లు అందించడం గర్వకారణంగా ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పడవల మేరీ, జెడ్పీటీసీ తిరుమాని బాపూజీ, నాయకులు తన్నీడి గిరి, దూసనపూడి దొరబాబు, మోకా శ్రీను, రేవు రాంబాబు, రేవు నారాయణ మూర్తి, కుక్కల కృష్ణ మోహన్, మొటుపల్లి రాంభాస్కరరావు, సంకు రాము, ప్రధానోపాధ్యాయుడు వర్ధమాని రవి సర్కార్, అయితం ధనలక్ష్మి, ఎంఈవోలు పుష్పరాజ్యం, శామ్యూల్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యాప్తికి ప్రభుత్వం కృషి

నరసాపురం రూరల్: భావి భారత పౌరులను సాంకేతిక రంగంలో నిష్ణాతులుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని జెడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ అన్నారు. నరసాపురం మండలం తూర్పుతాళ్లు ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఆయన ట్యాబ్ పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు డి.అనిల్ కుమార్ అధ్యక్షతన ఎంపీపీ మైలాబత్తుల సోని మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ కడలి పెద్దిలక్ష్మి, ఎంపీటీసీ బళ్ల హనుమంతరావు, కరింశెట్టి రంగారావు, పులపర్తి నాగరాజు, కోట్ల సుధాకర్, పులపర్తి సుబ్బులు, చామకూరి నాగేశ్వరరావు, కోడి రఘు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదింటి పిల్లలకు డిజిటల్ చదువులు

పెనుగొండ: రాష్ట్రంలో పేదింటి పిల్లలకు సాంకేతికంగా విద్యను అందించేందుకు, డిజిటల్ చదువుల్లోనూ ముందంజ వేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని పెనుగొండ ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద) అన్నారు. గురువారం పెనుగొండ మండల విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద మండలానికి ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లను ఉపాధ్యాయులకు అందజేశారు. త్వరగా ట్యాబ్‌లను విద్యార్థులకు అందించి సీఎం జగన్ ఆశయాలను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.శ్రీనివాస దొర, ఎఈవో పి.రామకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకుడు కుడుపూడి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలన సీఎం జగన్‌కే సాధ్యం



సీతారామపురం సౌత్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న చీఫ్ విప్ ప్రసాదరాజు, ఎమ్మెల్సీ శ్రీనివాస్

నరసాపురం రూరల్: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధితో పాటు అవినీతి రహిత పాలనను అందించడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని శాసన మండలి సభ్యుడు కవురు శ్రీనివాస్, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. గురువారం నరసాపురం మండలం సీతారామపురం సౌత్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా, వెల్‌నెస్ సెంటర్ కేంద్రాలను వారు ప్రారంభించారు. వీటితో పాటు గ్రామంలో రూ.63 లక్షలతో నిర్మించిన సీసీ రహదారులు, రేవులను కూడా ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ దొండపాటి వెంకట్ అధ్యక్షతన జరిగిన సభలో ప్రసాదరాజు, శ్రీనివాసులు మాట్లాడుతూ గత పాలకుల మాదిరిగా సంక్షేమ ఫలాలను చివరి ఏడాది కాకుండా అధికారం చేపట్టిన నాటి నుంచి అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్న ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. పాదయాత్రలో ప్రజల కష్టసుఖాలను తెలుసుకుని అందుకు తగ్గట్టుగా ముఖ్యమంత్రి పాలనను సాగిస్తున్నారన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న జగనన్న మళ్లీ మళ్లీ సీఎం కావాలని ప్రజల ఆకాంక్షగా ఉందన్నారు. కార్యక్రమంలో ఏపీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, అగ్నికుల క్షత్రియ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు, డీసీసీబీ డైరెక్టర్ ఇంజేటి జాన్‌కెనడీ, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ, సర్పంచ్‌లు దొండపాటి వెంకటేశ్వరరావు, పులపర్తి భ్రమరాంబాదేవి, అద్దంకి బ్రహ్మాజీ, కస్తూరి రంగ, జేవీఆర్, వాస్కూరి నర్సింహస్వామి, అడబాల అయ్యప్ప నాయుడు, దొంగా మురళీకృష్ణ, చినమిల్లి చందు, పులపర్తి ప్రతాప్, వంగలపూడి యేషయ్య, సచివాలయ, పంచాయతీ సిబ్బంది, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో మేలు

పెనుగొండ: ప్రకృతి వ్యవసాయంతో ప్రజలకు మేలు చేకూరుతుందని నేచురల్ ఫార్మింగ్ అసోసియేట్ డివిజన్ ఇన్‌చార్జి, ప్రకృతి వ్యవసాయాధికారిణి కృపావతి అన్నారు. గురువారం చినమల్లంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న పొలాలు, కిచెన్ గార్డెన్ మోడల్స్, 30 రకాల నవధాన్యాలు వేసిన పొలాలను పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయం చేయడం వలన కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు టీఆర్ ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.